RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం



CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | ISSUE: 262 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 17-4-2026 | Pages: 8 | R2/-
సంపుటి : 17 | సంచిక : 262 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 17-4-2026 | పేజీలు : 8 | రూ2/-

## ఏపీలో ఇంటింటి గణన ప్రారంభం...

- స్వయంగా తన వివరాలు నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు
- ఏపీలో ఇంటింటి గణన, గృహాల జాబితా సేకరణ ప్రారంభం
- స్వీయ నమోదు ప్రక్రియను ఆరంభించిన సీఎం చంద్రబాబు
- ఆన్‌లైన్‌లో తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్న ముఖ్యమంత్రి
- మొత్తం 33 ప్రశ్నలతో కూడిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ
- ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు వివరాలు నమోదు చేసుకునే అవకాశం



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటింటి గణన, గృహాల జాబితా సేకరణ కార్యక్రమం గురువారం తరువాయి 2లో..

## మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే మూల్యం తప్పదు

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

బిల్లుపై మూజువాణి ఓటింగ్‌ను వ్యతిరేకించి డివిజన్‌కు పట్టుబట్టిన విపక్షాలు

ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు

బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి: లోక్‌సభలో మోదీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

మహిళా రిజర్వేషన్లను తీసుకురావడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు . చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు ఉద్దేశించిన 3 కీలక బిల్లులను కేంద్రం నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. వీటిపై చర్చలో భాగంగా ప్రధాని మోదీ సభలో ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే వారు మూల్యం చెల్లించుకోక తప్పదంటూ విపక్షాలను హెచ్చరించారు.

**గిఫ్ట్ కాదు.. ఇది హక్కు**

"దేశ పార్లమెంట్ చరిత్రలో ఈ రోజును మర్చిపోలేం. మహిళా రిజర్వేషన్ గొప్ప బిల్లు. ఈ చారిత్రక తరువాయి 2లో..

## ఇదేం రాక్షస మనస్తత్వం?

### జగన్‌పై మంత్రి లోకేశ్ ఫైర్

వైసీపీ, జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు

రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే తరిమేస్తామనడం రాక్షస మనస్తత్వం అంటూ చురక

మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తుంటే అడ్డుకుంటారా అని ప్రశ్న

తల్లిని, చెల్లిని గెంటేశారంటూ పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ప్రతిపక్ష వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రానికి మంచి చేసే కంపెనీలు వస్తుంటే అడ్డుకోవడం దుర్మార్గమని, ఇది సైకోయిజం తప్ప మరొకటి కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు లోకేశ్ తన తరువాయి 2లో..

## అమెరికా మరో షాక్..

### ఇరాన్ చమురుపై మళ్లీ ఆంక్షలు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది. ఈ క్రమంలో ఇరాన్ చమురుపై మరిన్ని ఆంక్షలు విధిస్తూ.. అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. టెహ్రాన్‌పై ఆర్థిక ఒత్తిడిని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యూఎస్ ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ (అమెరికా కాలమాన ప్రకారం) ఆంక్షలను తరువాయి 2లో..




### రైల్వే లైన్‌లో కంపోజిట్ స్లీపర్లకు ప్రాధాన్యం

### మరింత భద్రత కోసం పట్టాలకు ఏఐ కవచం

**హైదరాబాద్, సిటిజన్ టైమ్స్**

వేగంగా వెళ్తున్న రైలులో కుదుపులు... పట్టాల నుంచి డగడగ డగడగ శబ్దాలు... రైలు ప్రయాణికులకు ఇలాంటి అనుభవాలు మామూలే. రాత్రి సమయంలో నిద్రా భంగమూ అవుతుం టుంది. ముఖ్యంగా క్రాసింగ్‌లు, వంతెలు వచ్చి నప్పుడు ఈ సమస్యలు ఎక్కువ. వీటిపై చాలా సిని మాల్లో సెటైర్లు కూడా చూసి ఉంటాం. అన్నీ కుదిరితే త్వరలోనే ఆ చిక్కులన్నీ కనుమరుగు కానున్నాయి. సుఖవంతమైన ప్రయాణం అందరికీ అందుబాటులోకి రానుంది. దీనికోసం ప్రత్యేకంగా కంపోజిట్ స్లీపర్లను ఉపయోగించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. త్వరలో రైలు పట్టాలను సైతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) పరిజ్ఞానంతో పర్యవేక్షిం చనున్నారు. ఇటీవల తరువాయి 2లో..

## నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం

మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మక ముందడుగు అని కొనియాడిన పవన్

మహిళా సాధికారతకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని స్పష్టీకరణ

వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ప్రస్తావించిన పవన్

నారీశక్తి అనేది నినాదం కాదని, మన నాగరికతకు బలమని వ్యాఖ్య

రాజ్యాంగ రూపకల్పనలో మహిళల పాత్రను గుర్తు చేసుకున్న జనసేనాని

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం సవరణ బిల్లు' ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా సాధికారతకు జనసేన పార్టీ మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్న పవన్



కల్యాణ్, "2019 ఎన్నికల్లో మేము వాగ్దానం చేసినట్లుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పట్ల మా నిబద్ధత, సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యంపై మాకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది" అని తెలిపారు. మహిళలు సమాజానికి పునాది అని, కుటుంబాలను తీర్చి దిద్దడం నుంచి దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడం వరకు వారి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. "మహిళ ఎదిగితే దేశం ఎదుగు తుంది. ఇది వారికి కొత్త హక్కులు ఇవ్వడం కాదు, తరువాయి 2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాల కల: పురందేశ్వరి



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

మహిళా రిజర్వేషన్ డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని రాజమండ్రి లోక్‌సభ ఎంపీ పురందేశ్వరి అన్నారు. గతంలో తరువాయి 2లో..

## ఏపీలో 38, తెలంగాణలో 26 స్థానాలు: అమిత్ షా



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# డీలిమిటేషన్...బీజేపీకి లక్కీ నంబర్ అదేనా ?

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం లోక్ సభ సీట్ల పునర్ విభజన బిల్లుని నెగ్గించుకోవాలని చూస్తోంది. అయితే ఈ బిల్లు లోక్ సభ ఆమోదం పొందాలీ అంటే మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. లోక్ సభలో 543 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో నుంచి రెండు వంతులు అంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. రాజ్యాంగ సవరణ బిల్లులు సాధారణ మెజారిటీతో ఆమోదం పొందవు. అవి నెగ్గాలీ అధిక సభ్యుల మద్దతు అవసరం. బీజేపీకి ఇపుడు ఆ సంఖ్యా బలం ఎలా దక్కుతుంది అన్నదే చర్చగా ముందుకు వస్తోంది. ఇదిలా ఉంటే విపక్షాలు కట్టుగా ఉన్నాయి. ముఖ్యంగా ఇండియా కూటమి పార్టీలు అన్నీ ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2027 లో పూర్తి అయ్యే జనాభా లెక్కల ఆధారంగా సీట్లు పెంచాలని కోరుతున్నారు. పైగా దేశంలో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగరాదని వాదిస్తున్నాయి. ప్రస్తుతం కేంద్రం ప్రవేశపెడుతున్న డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాదికి చిన్న రాష్ట్రాలకు ఎంతో అన్యాయం జరుగుతుందని వాదిస్తున్నాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం అని కూడా విమర్శిస్తున్నాయి. కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వాలు ఏవైనా అన్ని రాష్ట్రాల భాగస్వామ్యం ఉండాలని కూడా కోరుతున్నాయి. దాంతో ఇండియా కూటమి పార్టీలు బిల్లు ఇపుడు వద్దే వద్దు అని పట్టు బడుతున్నాయి. ఇక 543 స్థానాలున్న లోక్ సభలో ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న ఎంపీల బలం 293 మంది మాత్రమే. ఎన్డీఏ కూటమిలో బీజేపీకి 240 స్థానాలుంటే మిగిలిన 53 ఎంపీలు మిత్రుల పార్టీలకు చెందినవి ఇక ప్రతిపక్ష ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీలు ఉంటే మిగిలిన పార్టీలతో కలిపి మొత్తం 234 ఎంపీల బలం ఉంది. ఈ రెండు పార్టీలు కాకుండా 26 మంది తటస్థ పార్టీల ఎంపీలు ఉన్నారు. అందులో వైసీపీకి నలుగురు ఉంటే ఏఐఎంఐఎం కి ఒక సీటు ఉంది. అదే విధంగా ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్), రాజస్థాన్‌కు చెందిన భారత్ ఆదివాసి పార్టీ, మిజోరంకి చెందిన జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీ, మేఘాలయ నుంచి వాయిస్ ఆఫ్ ది పీపుల్ పార్టీ ఉంటే ఇండిపెండెంట్ ఎంపీలుగా రాజేష్ రంజన్ (పప్పు యాదవ్), అమృతపాల్ సింగ్ అబ్దుల్ రషీద్ షేక్ వంటి వారు ఉన్నారు. వీరందరి బలం కూడా ఎన్డీఏ వైపు తిప్పుకున్నా ఇంకా 31 మంది ఎంపీల బలం ఎన్డీయేకు కావాల్సి ఉంది. వారు కచ్చితంగా ఇండియా కూటమి నుంచే రావాల్సి ఉంది. ఇండియా కూటమి అయితే బలంగా ఉంది ఎన్డీయేకు యాంటీగా స్ట్రాంగ్ గా నిలబడే పార్టీల అందులో ఉన్నాయి. ఆ పార్టీలన్నీ కలసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్వహించిన సమావేశంలో పాల్గొని మరీ తాము కేవలం మహిళా బిల్లుకు మాత్రమే మద్దతు ఇస్తామని చెబుతునాయి. దాంతో ఈ పార్టీల నుంచి ఎంపీలను ఎలా ఆకట్టుకోవాలి అన్న దాని మీదనే డీలిమిటేషన్ బిల్లు విజయం ఆధారపడి ఉంది అని అంటున్నారు. అదే విధంగా తటస్థ పార్టీలు అన్నీ కూడా బిల్లుకు మద్దతు ఇచ్చేది కూడా ఉండబోదు అని అంటున్నారు. అయితే ఇక్కడ మరో ఆప్షన్ ఉంది. బిల్లుని వ్యతిరేకించనక్కరలేదు, అలా అని అనుకూలం చేయాల్సింది లేదు, సభకు ఓటింగ్ సమయంలో గైర్ హాజైతే చాలు. అలా ఎంపీలను ఒప్పించినా బిల్లుకు అవసరమిన సంఖ్యాబలం ఎన్ డీఎయేకు లభిస్తుంది. ప్రస్తుతం ఎన్డీయే వ్యూహకర్తలు డీలిమిటేషన్ బిల్లుని లోక్ సభలో నెగ్గించడం కోసం అన్ని రకాల వ్యూహాలను అమలు చేస్తున్నారు అని అంటున్నారు. ఏమి జరుగుతుంది డీలిమిటేషన్ భవితవ్యం ఏమిటి అన్నది శుక్రవారం సాయంత్రం జరిగే ఓటింగ్ తో తేలిపోతుంది అని అంటున్నారు. చూడాలి మరి.

## మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాల కల: పురందేశ్వరి

చాలాసార్లు బిల్లు పెట్టినా సాకారం కాలేదని, అప్పట్లో సమాజ్‌వాదీ పార్టీ మద్దతివ్వలేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా లోక్‌సభలో ఆమె మాట్లాడారు. రాజకీయాల్లో మహిళల పాత్ర పెరిగిందని గ్రహించాలన్నారు. "ఈ బిల్లు పాస్ కావడం మహిళల దశాబ్దాల కల. 2023లో మద్దతిచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు మాత్రం కొర్రీలు పెడుతోంది. జనగణన పేరుతో అభ్యంతరాలు చెబుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మొట్టమొదట 1996లో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ మాత్రం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టింది" అని అన్నారు.

## మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే

# మూల్యం తప్పదు

సమయంలో పాలు పంచుకోవడం నా అదృష్టం. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు" అని మోదీ వ్యాఖ్యానించారు.

**ఆ పార్టీలకే మనుగడ..**

"మహిళా రిజర్వేషన్ల కోసం 30 ఏళ్ల పాటు ప్రయత్నాలు జరిగినా గతంలో ఇది సాకారం కాలేదు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లే. ఈ బిల్లును తేవడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరు. బిల్లును వ్యతిరేకించే పార్టీలకు, నేతలకు మహిళలు బుద్ధి చెబుతారు. సమయం చూసి దెబ్బకొడుతారు. మహిళా బిల్లులకు మద్దతిచ్చే పార్టీలకే మనుగడ ఉంటుంది" అని విపక్షాలకు ప్రధాని చురకలంటించారు.

**దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు..**

"ఈ బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం" అని మోదీ స్పష్టం చేశారు.

**నాకు క్రెడిట్ వద్దు.. మీరే తీసుకోండి..:** "ఈ బిల్లుతో దేశంలోని మహిళలకు వారి హక్కులను కల్పిస్తున్నాం. ఈ బిల్లుపై క్రెడిట్ నాకు అవసరం లేదు. మీరే (విపక్షాలను ఉద్దేశిస్తూ) తీసుకోండి.. మహిళా బిల్లుపై అన్ని పార్టీల నేతల ఫొటోలూ వేసుకోండి. ఈ బిల్లును అడ్డుకోకుండా సహకరించి మీ గొప్పతనం చాటుకోండి. మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదిద్దాం" అని మోదీ విపక్షాలను కోరారు.

**మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి: ప్రధాని మోదీ**

మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు నిర్ణయాధికార ప్రక్రియలో పాలుపంచుకోవడం ద్వారా దేశానికి కొత్త దిశానిర్దేశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కీలక బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్... రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026లను సభ ముందు ఉంచారు. అయితే, ఈ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో విపక్షాలు మూజువాణి ఓటింగ్‌ను అంగీకరించలేదు. ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది. బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్‌సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్‌లో మొత్తం 333 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, పార్టీలు ఈ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో మహిళా రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారికి మహిళా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

# డగ డగ డగ డగ.. ఈ శబ్దం ఉండదిక

దిల్లీలో రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ నేతృత్వంలో రైల్వేబోర్డు సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవి కార్యరూపం దాలిస్తే.. తక్కువ వైబ్రేషన్స్‌తో రైలు ప్రయాణం సాఫీగా సాగుతుంది. ట్రాక్ సమస్యలు ముందే గుర్తించడంతో ప్రయాణ ఆలస్యాలు గణనీయంగా తగ్గుతాయి.

బరువు తక్కువ.. సామర్థ్యం ఎక్కువ

రైల్వే ట్రాక్‌లలో ఇప్పటివరకు వాడుతున్న ఇనుము, కాంక్రీట్ స్లీపర్లకు బదులుగా కంపోజిట్ స్లీపర్లను రైల్వేశాఖ ప్రవేశపెట్టనుంది. ఇవి తక్కువ బరువుతో దృఢంగా ఉంటాయి. చదరపు సెం.మీ. పట్టా సుమారు 700 కిలోల లోడ్ సామర్థ్యం మోయగలదు. ఈ ట్రాక్‌లో మెరుగైన కుషనింగ్‌తో కదుపులు తక్కువగా ఉంటాయి. బ్రిడ్జ్ అప్రోచ్‌లు, క్రాసింగ్‌ల వద్ద ఈ స్లీపర్ల వినియోగాన్ని పెంచాలని రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. వీటి మరమ్మతులూ తేలిక, నిర్వహణ ఖర్చు తక్కువ. సాధారణంగా ట్రాక్‌లో చిన్న లోపాలు కూడా ప్రమాదాలకు దారి తీస్తాయి. వీటిని అధిగమించేలా మాగ్నెటిక్ పార్టికల్ టెస్టింగ్ ప్రవేశపెట్టనున్నారు. సూక్ష్మ చీలికల్ని కూడా గుర్తించే సామర్థ్యం దీనికి ఉంది.

ఏఐతో స్మార్ట్ మానిటరింగ్

రైల్వే భద్రతను మరింత పెంచేలా ఏఐ వినియోగాన్ని రైల్వేశాఖ విస్తరించనుంది. ఇన్‌స్పెక్షన్ వాహనాల్లో ప్రత్యేక ఏఐ పరికరాల్ని అమరుస్తారు. ఈ వాహనాలు రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లినప్పుడు గ్రౌండ్ పెనెట్రేషన్ రాడార్ (జీపీఆర్) పరికరం సాంకేతికతతో రైలు పట్టాల కింద నేల పరిస్థితులను విశ్లేషిస్తాయి. తద్వారా ఏఐ పరికరాలు చిన్న లోపాలను సైతం ముందుగానే గుర్తించి ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తాయి. ట్రాక్ దెబ్బతింటే.. ఈ టెక్నాలజీ ముందే గుర్తించి అప్రమత్తం చేస్తుంది. దాంతో ప్రమాదాల్ని నివారించవచ్చు.

# అమెరికా మరో షాక్..

ప్రకటించారు. ఇరాన్, రష్యా చమురు కొనుగోళ్లకు సంబంధించి ఉన్న ఆంక్షలను ఇటీవల అమెరికా సడలించిన సంగతి తెలిసిందే. ఈ సడలింపును పొడిగించేది లేదని తాజాగా బెసెంట్ (రాషీ దీవంంవత్) స్పష్టంచేశారు. ఈ క్రమంలోనే ఇరాన్ చమురు ఎగుమతులతో సంబంధాలు ఉన్న అనేకమంది వ్యక్తులు, చమురు సంస్థలు, నౌకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు ట్రెజరీ శాఖకు చెందిన విదేశీ ఆస్తుల నియంత్రణ కార్యాలయం ప్రకటించింది. ఆంక్షలకు గురైన సంస్థలు.. ఇరాన్ మాజీ సుప్రీం నేత అయతుల్లా అలీఖమేనీ రాజకీయ సలహాదారుడి కుమారుడు మహమ్మద్ హుస్సేన్ షమ్‌ఖానీ నేతృత్వంలోనివని తెలిపింది. ఫిబ్రవరిలో అమెరికా- ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో అలీ ఖమేనీ సలహాదారుడు ప్రాణాలు కోల్పోయారు. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ నౌకల రాకపోకలను అమెరికా దిగ్బంధిస్తోన్న సంగతి తెలిసిందే. ఇది ఇరాన్‌పై ఆర్థికంగా తీవ్ర ఒత్తిడి కలిగించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ దేశ చమురుపై మరిన్ని ఆంక్షలు విధించడం గమనార్హం. ఇక, ఇరాన్ ఆర్థిక లావాదేవీలకు చైనా బ్యాంకులు సహకరించినట్లు తెలిస్తే.. వాటిపై ఆంక్షలు విధించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బెసెంట్ హెచ్చరించారు.

**పెట్రో కెమికల్ ఎగుమతులు నిలిపివేసిన ఇరాన్**

తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అన్ని పెట్రో కెమికల్ ఎగుమతులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఇరాన్‌కు చెందిన జాతీయ పెట్రోకెమికల్ కంపెనీ (ఛీూజ) పేర్కొంది. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు, శత్రు దాడుల వల్ల కలిగిన నష్టాల నేపథ్యంలో దేశీయ పరిశ్రమలకు, వినియోగదారులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఎగుమతి అయి.. ఇంకా విదేశాలకు చేరని సరకును కూడా వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా కంపెనీలకు సూచించింది.

# నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం

వారికి న్యాయంగా చెందాల్సిన వాటిని తిరిగి ఇవ్వడం. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారు. బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదం కాదు, మన నాగరికతకు బలంగా నిలుస్తుంది. న్యాయమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించడానికి ఈ స్ఫూర్తితో ముందుకు సాగుదాం" అని పవన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ఆయన కొనియాడారు. సైప్రస్‌లో జరిగిన ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో గెలిచి, ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌కు సవాల్ చేసే హక్కును పొందిన తొలి భారతీయ మహిళగా ఆర్. వైశాలి చరిత్ర సృష్టించడాన్ని ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతూ కరిధాల్ నుంచి ఒలింపిక్స్‌లో పీవీ సింధు, మీరాబాయి చాను, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్ వరకు ఎందరో మహిళలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మీ పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి వారి సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. "ప్రతిభకు అవకాశం తోడైనప్పుడు, మహిళలు నాయకత్వం వహిస్తారు, రాణిస్తారు, దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తారని ఈ విజయాలన్నీ నిరూపిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీలో ఇంటింటి గణన ప్రారంభం...

ప్రారంభమైంది. ఇందులో భాగంగా చేపట్టిన స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా తన వివరాలను నమోదు చేసి ఆరంభించారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆయన ఈ ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్ర జనాభా గణన సంచాలకులు జె. నివాస్ ఈ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రికి వివరించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో భాగంగా మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబువెబ్‌సైట్‌లోకి వెళ్లి తన వివరాలను నమోదు చేశారు. ఈ స్వీయ నమోదు ప్రక్రియలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. ప్రజలు తమ ఇళ్లకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించారు. దీనివల్ల జనగణన ప్రక్రియ మరింత సులభతరం, వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# ఏపీలో 38, తెలంగాణలో 26 స్థానాలు: అమిత్ షా

సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. "తెలంగాణలో ప్రస్తుత లోక్‌సభ సీట్లు 3.13శాతంగా ఉన్నాయి. 26కు పెంచాక మొత్తం సీట్లలో తెలంగాణ శాతం 3.18కు పెరుగుతుంది. దక్షిణాదిలో మొత్తం ఎంపీ స్థానాలు 129 (23.76శాతం) నుంచి 195 (23.97శాతం)కు పెరుగుతాయి. దక్షిణాదికి అన్యాయం ఎలా జరుగుతుందో సభ్యులు చెప్పాలి. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. మొత్తం సీట్లలో 33శాతం మహిళలకు రిజర్వ్ అవుతాయి. జనరల్ స్థానాల్లోనూ మహిళలకు అవకాశమిస్తే వారి ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం – డీఎంకే**

ఒకవేళ డీలిమిటేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే.. సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని డీఎంకే పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ న్యాయ వ్యవహారాల కార్యదర్శి ఎన్.ఆర్. ఎలాంగో పేర్కొన్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి పార్లమెంటులో మౌఖికంగా మాత్రమే హామీ ఇచ్చారన్నారు. ఇందుకు సంబంధించిన అంశాలను బిల్లులో స్పష్టంగా పేర్కొనాల్సి ఉన్నప్పటికీ అలా జరగలేదని, కోర్టును ఆశ్రయించడానికి సరైన కారణాలు ఉన్నాయన్నారు.

**మహిళా కోటా అమలు చేయండి – ఠాక్రే**

మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని శివసేన (యూబీటీ) చీఫ్, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే స్పష్టం చేశారు. అయితే, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మాత్రం తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇది ఏ ఒక్క పార్టీ భవిష్యత్తుకు సంబంధించినది కాదని, దేశ భవిష్యత్తుకు చెందినదన్నారు. దీనిపై విస్తృత స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఠాక్రే స్పష్టం చేశారు.

# ఇదేం రాక్షస మనస్తత్వం?

## జగన్‌పై మంత్రి లోకేశ్ ఫైర్

సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. దేశ రక్షణకు ఉపయోగపడే అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తుంటే స్వాగతించాల్సింది పోయి, తరిమేస్తామనడం ఎలాంటి మనస్తత్వమని లోకేశ్ ప్రశ్నించారు. ఈ కంపెనీ ద్వారా మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తాయంటే ఆనందించకుండా అడ్డుకుంటాననడం రాక్షస మనస్తత్వమే అవుతుందని అన్నారు. ఇదే క్రమంలో ఆయన జగన్‌పై పరోక్షంగా వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. "తల్లిని తరిమేశారు, చెల్లిని గెంటేశారు. దైవం అంటే భక్తి లేదు. దేశం అంటే ద్వేషం. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసంతో రప్పా రప్పా నరుకుతాం, అమరావతిని మార్చేస్తాం, కట్టినవన్నీ కూల్చేస్తాం, కంపెనీలన్నీ వెళ్లగొడతాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్ మోహన్ రెడ్డి గారూ!" అని తన పోస్టులో లోకేశ్ నిలదీశారు. ప్రతిపక్షం తీరును ఆయన 'సైకోయిజం'గా అభివర్ణించారు.

# పాడేరులో ఘనంగా అన్నా క్యాంటీన్ ప్రారంభం

### ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం : మంత్రి సంధ్యారాణి





**పాడేరు, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ : 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో అన్నా క్యాంటీన్‌ను గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ నిశాంతి, ఎస్పీ అమిత్ మరియు జిల్లా యంత్రాంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అన్నా క్యాంటీన్ ద్వారా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. అలాగే స్థానిక ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఆధునిక అగ్నిమాపక వాహనం ప్రారంభించిన అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16


అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక సిబ్బంది పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రంలో నూతన అత్యాధునిక అగ్నిమాపక వాహనాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫైర్ స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. పాత వాహనాలు పనికిరాని స్థితిలో ఉండటంతో కొత్త అత్యాధునిక వాహనాలను అందజేయడం సంతోషకరమని తెలిపారు. మరో వాహనం రావడంతో సిబ్బంది సంఖ్య కూడా పెరుగుతుందని, అత్యవసర పరిస్థితుల్లో రెండు వాహనాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అగ్నిమాపక కేంద్ర ఎస్ఐ అప్పల స్వామి మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పాఠశాలలు, బ్యాంకులు, అపార్ట్‌మెంట్‌లు వంటి ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఆరోగ్య బాధితులకు ఆర్థిక సాయం

### ఎమ్మెల్యే గంటా చేతుల మీదుగా చెక్కుల అందజేత

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఎంవీపీ కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ సాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందపురం ఎల్.వి. పాలేనికి చెందిన దన్నాన శ్రీనుకు రూ. 3 లక్షలు, పద్మనాభం మండలం గంధవరం గ్రామానికి చెందిన పిల్లా వెంకటరమణకు రూ. 1 లక్ష, కొమ్మాదికి చెందిన బండారు సుబ్బలక్ష్మికి రూ. 70 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలను ఆర్థికంగా ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, లొడగల అప్పారావు, కాళ్ల సత్యనారాయణ, లొడగల వెంకట్రావు, లొడగల వెంకటరమణ, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.




# దొంగతనం కేసు లో 2.52 లక్షలు స్వాధీనం ఇద్దరు అరెస్ట్

**గాజువాక, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

విశాఖపట్నం నగరంలోని దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న షాప్ దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.2,52,500 నగదు మరియు నేరానికి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. కూర్మన్నపాలెం ప్రాంతంలో ఉన్న సచివ్ ఇన్వర్టర్స్ ఌ బ్యాటరీ ఏజెన్సీస్ అనే షాప్‌ను యజమానులు ఏప్రిల్ 9 రాత్రి మూసివేసి వెళ్లగా, మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా షాప్ పైకప్పులోని సిమెంట్ రేకులు పగులగొట్టి లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు. టేబుల్ డ్రాయర్‌ను ధ్వంసం చేసి బ్యాంకులో జమ చేయడానికి ఉంచిన సుమారు రూ.2,75,000 నగదును అపహరించినట్లు తెలిసింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాల ఆధారంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులను గుర్తించి ఏప్రిల్ 16న కేబీసీ హైట్స్ సమీపంలో అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారు తాడేపల్లిగూడెంకు చెందిన గుర్రం అఖిల్ అలియాస్ మణికంట (32), సత్యసాయి జిల్లాలోని తనకల్ల మండలానికి చెందిన సవరాల భాను ప్రకాష్ (28)గా గుర్తించారు. భాను ప్రకాష్ కూర్మన్నపాలెంలో ఫ్లాట్ అద్దెకు తీసుకుని పాత నేరస్తులను పిలిపించి ఆశ్రయం కల్పిస్తూ దొంగతనాలు చేయించినట్లు విచారణలో బయటపడింది. ప్రధాన





నిందితుడు అఖిల్‌పై పలు జిల్లాల్లో సుమారు 12 దొంగతనం కేసులు ఉండగా, భాను ప్రకాష్‌పై 7 కేసులు నమోదయ్యాయి. చెడు అలవాట్లకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజలు ఇళ్లకు, షాపులకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, సిమెంట్ రేకుల స్థానంలో స్లాబ్ నిర్మించుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు.

# ప్రస్తుత రాజకీయ రిజర్వేషన్ విధానం మారాలి - విదసం నేత స్పష్టం




**విశాఖ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 16**

డీలిమిటేషన్ చట్ట సవరణతో పాటు ఎస్సీ, ఎస్టీ రాజకీయ రిజర్వేషన్ల విధానాన్ని పునఃసమీక్షించాలని విస్తృత దళిత సంఘాల ఐక్య వేదిక (విదసం) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. దళితుల ప్రయోజనాలను కాపాడలేని ప్రస్తుత రిజర్వేషన్ విధానం కొనసాగకూడదని ఆయన స్పష్టం చేశారు. అంబేద్కర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల పెంపుకు చట్టసవరణలు చేపడుతున్న నేపథ్యంలో, అదే సమయంలో ఎస్సీ, ఎస్టీ రాజకీయ రిజర్వేషన్లపై కూడా సమగ్ర సమీక్ష జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత రిజర్వ్ నియోజకవర్గాల విధానం దళిత సమాజానికి ఆశించిన ప్రయోజనం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. 1932లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన అంశాలు, అలాగే కమ్యూనల్ అవార్డు చర్చలు చరిత్రలో కీలకమైనవని పేర్కొంటూ, పూనా ప్యాక్ట్ కారణంగా ప్రస్తుత రాజకీయ రిజర్వేషన్ విధానం అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ విధానం ప్రతి పదేళ్లకోసారి పొడిగించబడుతున్నప్పటికీ, దళితుల సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో గణనీయమైన మార్పు రాలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత వ్యవస్థలో దళిత ప్రజాప్రతినిధులు స్వతంత్రంగా పనిచేయలేని పరిస్థితి ఉందని ఆయన ఆరోపించారు. దాదాపు 132 మంది ఎంపీలు, 4 వేలకు పైగా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, దళితుల సమస్యలపై సమర్థవంతమైన ప్రాతినిధ్యం లేదని ఆయన విమర్శించారు. సబ్‌ప్లాన్ నిధుల దుర్వినియోగం, అసైన్డ్ భూముల సమస్యలు, అట్రాసిటీ చట్టం అమలు బలహీనత, మత స్వేచ్ఛ సమస్యలు, దాడులు వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు స్పందించలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీలకు, వర్గాలకు పరిమితమైన రాజకీయ విధేయత వల్ల దళిత ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. గెలుపు కోసం జనరల్ ఓటర్లపై ఆధారపడే పూనా ప్యాక్ట్ ఫార్ములా వల్ల దళిత ప్రతినిధులు స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం తగ్గిందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో పూనా ప్యాక్ట్ స్థానంలో డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన కమ్యూనల్ అవార్డు తరహా విధానాన్ని పరిశీలించి, ఆర్టికల్ 330కి సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం ద్వారా దళితుల ఓట్లతోనే దళిత ప్రతినిధులు ఎన్నికవుతారని, తద్వారా నిజమైన ప్రాతినిధ్యం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అవసరమైతే సీట్ల సంఖ్య తగ్గినా అంగీకారమేనని, కానీ ప్రస్తుత రాజకీయ రిజర్వేషన్ వ్యవస్థ మాత్రం మారాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే రాజ్యసభలో కూడా రిజర్వేషన్లు వర్తించేలా ఆర్టికల్ 80లో సవరణ చేసి సీట్ల పెంపు చేపట్టాలని ఆయన కోరారు. జాజి ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుడివాడ ప్రసాద్, బూల భాస్కర రావు, గోడి వెంకటేశ్వర రావు, చక్కా రాంబాబు, పావాడ సన్యాసిని రావు, జి తాత బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్టణం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17, 18వ తేదీల్లో విశాఖపట్టణంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన ఉన్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం సమీక్షించారు. అధికారులందరూ సమన్వయం చేసుకోవాలని, ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 17వ తేదీ రాత్రికి ఆయన విశాఖపట్టణం చేరుకొని, 18వ తేదీ ఉదయం నుంచి విశాఖపట్టణంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆ మేరకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఎండాడ పరిధి రుషికొండ ఇస్కాన్ టెంపుల్ వెనుక భాగంలో నిర్మించతలపెట్టిన జ్యూడీషియల్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరుగుతుందని, దీని నిర్వహణలో జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రోటోకాల్, భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, వసతి ఇతర ఏర్పాట్లలో లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫస్ట్ ఏడీజే ఎం. వెంకట రమణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 25




భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి "మనస్సాక్షి స్వేచ్ఛతో పాటు తన మతాన్ని స్వేచ్ఛగా ప్రకటించే, ఆచరించే మరియు ప్రచారం చేసే" ప్రాథమిక హక్కును కల్పిస్తుంది. ఇది దేశంలోని ప్రతి వ్యక్తికి సమానంగా వర్తించే అత్యంత కీలక హక్కులలో ఒకటి. అయితే ఈ స్వేచ్ఛ పూర్తిగా నిర్బంధం లేనిది కాదు. ప్రజా శాంతి, నైతిక విలువలు మరియు ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం సహేతుకమైన పరిమితులను విధించవచ్చు. అంటే, వ్యక్తి తన మతాన్ని అనుసరించే హక్కు ఉన్నప్పటికీ, అది సమాజ సామరస్యాన్ని భంగపరచకూడదు లేదా ఇతరుల హక్కులను దెబ్బతీయకూడదు. ఆర్టికల్ 25 మరో ముఖ్య అంశాన్ని కూడా స్పష్టం చేస్తుంది. మతపరమైన ఆచారాలు మరియు వాటికి అనుబంధంగా ఉన్న లౌకిక కార్యకలాపాల మధ్య తేడా. మతానికి సంబంధించిన ముఖ్య ఆచారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోలేను, కానీ ఆచారాలకు సంబంధించిన ఆర్థిక, సామాజిక లేదా పరిపాలనా అంశాలను నియంత్రించే అధికారం రాష్ట్రానికి ఉంటుంది.

**కేసులో ఉదాహరణ:**

వైష్ణో దేవి మందిరం బోర్డు జం జమ్మూ / కాశ్మీర్ రాష్ట్రం (1997) కేసులో, సుప్రీంకోర్టు పూజారి నియామకం లాంటి అంశాలు మతపరమైనవి కాకుండా లౌకికమైనవి అని తేల్చింది. అందువల్ల వాటిని ప్రభుత్వం నియంత్రించవచ్చని పేర్కొంది. సర్దార్ సయ్యద్నా తాహెర్ సైఫుద్దీన్ / స్టేట్ ఆఫ్ బాంబే (1962) కేసులో, మతపరమైన వర్గాలకు తమ ముఖ్యమైన ఆచారాలను నిర్ణయించే స్వేచ్ఛ ఉందని కోర్టు స్పష్టం చేసింది. అయితే, అవి ప్రజా శాంతి లేదా నైతిక విలువలకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చని తెలిపింది. సారాంశంగా, ఆర్టికల్ 25 వ్యక్తిగత మత స్వేచ్ఛను రక్షించడమే కాకుండా, సమాజంలో సమతుల్యత మరియు శాంతిని కాపాడే విధంగా హక్కులు మరియు పరిమితుల మధ్య సమన్వయం కల్పిస్తుంది.

**జె. కనక దుర్గ లక్ష్మీ**
**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)**
**ఉత్తరాంధ్ర ఇంచార్జ్**

# విశాఖలో కట్టుదిట్టమైన కార్డన్ - సెర్చ్ ఆపరేషన్





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

నగరంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణను మరింత కట్టుదిట్టం చేసే దిశగా విశాఖ పోలీసులు విస్తృత స్థాయిలో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ చేపట్టారు. పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ ఆదేశాల మేరకు త్రీ టౌన్, పెందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు ప్రతి ఇంటిని నిశితంగా పరిశీలించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే వాహనాల తనిఖీల సమయంలో సరైన పత్రాలు లేని 23 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నగరంలో శాంతి భద్రతలు కాపాడడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## టీబీ ముక్తి భారత్ అభియాన్ 2లో భాగంగా గోడ పత్రిక ఆవిష్కరణ పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ





**విశాఖ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

టీబీ ముక్తి భారత్ అభియాన్ 2 (టీబీఎంబీఏ) కార్యక్రమంలో భాగంగా గోడ పత్రికను ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఆవిష్కరించారు. శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల్లో టీబీపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో గోడ పత్రికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ టీబీ రహిత భారతదేశం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. టీబీ లక్షణాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, రాత్రి చెమటలు, అలసట, కఫంలో రక్తపు చారులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తగిన పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. టీబీఎంబీఏ 2.ా కార్యక్రమంలో భాగంగా ధూమపానం అలవాటు ఉన్నవారు, 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు, గతంలో టీబీ సోకిన వారు, బి.ఎం.ఐ 18 కంటే తక్కువ ఉన్నవారు తప్పనిసరిగా టీబీ నిర్ధారణ కోసం కఫం పరీక్షలు మరియు ఎక్స్‌రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ రోణంకి రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థినులకు బహుమతులు అందించిన జానపరెడ్డి అప్పారావు





**అల్లూరి జిల్లా, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

అల్లూరి జిల్లా పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ పరిధిలోని కందమామిడి జీటిడబ్ల్యుఏ బాలికల పాఠశాలలో ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 15న చిత్రలేఖన (డ్రాయింగ్) పోటీలు నిర్వహించారు. 6, 7, 8, 9 తరగతులకు చెందిన సుమారు 30 మందికి పైగా విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థినులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకులు, దేవతా రూపాలు, ప్రకృతి దృశ్యాలు, అడవిలోని చెట్లు వంటి విభిన్న అంశాలపై పెన్సిల్ డ్రాయింగ్‌లు వేశారు. పిల్లల ఆలోచనా శక్తి, కళాత్మక నైపుణ్యం ఈ పోటీల ద్వారా స్పష్టంగా బయటపడింది. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థినికి ఆర్ట్స్ టీచర్ జనపరెడ్డి అప్పారావు తన సొంత ఖర్చులతో బహుమతులు కొనుగోలు చేసి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. వెంకటలక్ష్మి సమక్షంలో, తెలుగు ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి, సోషల్ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి సమక్షంలో గురువారం బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని విషయాల్లో అవగాహన పెంపొందించుకోవడంతో పాటు కళలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చిత్రలేఖనం ద్వారా జ్ఞాపకశక్తి, సృజనాత్మకత పెరుగుతాయని తెలిపారు. వేసవి సెలవుల్లో బయట ఎక్కువగా తిరగకుండా ఇంటి వద్దే చదువు, డ్రాయింగ్ వంటి కార్యకలాపాలకు సమయం కేటాయించాలని విద్యార్థినులకు సూచించారు.

# భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## కె.వి. మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

భార్యను నాటు తుపాకితో కాల్చి హత్య చేసిన కేసులో నిందితుడికి 6వ అదనపు జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, సవర జగ్గారావు (45) తన భార్య సవర పద్మ (33) ప్రవర్తనపై అనుమానంతో 16 అక్టోబర్ 2021 సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో గొడవకు దిగాడు. ముందస్తుగా పన్నిన పథకం ప్రకారం వేటకు ఉపయోగించే నాటు తుపాకి (సబీఎంల్ గన్)తో భార్య ఛాతీపై సమీపం నుంచి కాల్పులు జరపడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తుపాకీ శబ్దం విని ఇంటికి చేరుకున్న కుమారుడు జగదేశ్, తల్లిని రక్తపు మడుగులో, తండ్రిని తుపాకీతో చూసి భయంతో బయటకు వెళ్లి తన మామయ్య నరసింహులకు సమాచారం అందించాడు. అనంతరం గ్రామస్తులకు విషయం తెలియజేయడం జరిగింది. ఫిర్యాదు మేరకు మెలియాపుట్టి పోలీస్ స్టేషన్‌లో కేసు నం.109/2021గా నమోదు చేసి, ఐపీసీ సెక్షన్లు 302, 498–ఎతో పాటు భారత ఆయుధ చట్టం 1959లోని 25, 27 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐ రవిప్రసాద్ దర్యాప్తు చేసి పక్కా సాక్ష్యాలను సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేయగా, ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దువ్వు జగన్నాయకులు వాదనలు వినిపించారు. విచారణ అనంతరం నిందితుడిపై నేరం నిరూపితమవడంతో 6వ అదనపు జిల్లా జడ్జి కోడూరు కిశోర్ బాబు (సోంపేట) 16 ఏప్రిల్ 2025న తీర్పు వెలువరించారు. నిందితుడికి ఐపీసీ 302 కింద జీవిత ఖైదు మరియు రూ.1,000 జరిమానా (చెల్లించని పక్షంలో 3 నెలల సాధారణ కారాగార శిక్ష) విధించగా, ఆయుధ చట్టం సెక్షన్లు 25, 27 కింద 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా (చెల్లించని పక్షంలో 3 నెలల సాధారణ కారాగార శిక్ష) విధించారు. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్ర ప్రయోజనాల రక్షణ

## ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన డిలిమిటేషన్ బిల్లు దేశవ్యాప్తంగా సమతుల్య ప్రతినిధిత్వానికి దారితీసే కీలక అడుగుగా నిలుస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ బిల్లు దక్షిణ రాష్ట్రాలకు నష్టం కలిగిస్తుందన్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికగా కాకుండా ప్రతి రాష్ట్రానికి సమానంగా సుమారు 50 శాతం లోక్‌సభ స్థానాల పెంపు జరగనుందని ఆయన తెలిపారు. దీంతో దక్షిణ రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలకు తావులేదని, వ్యక్తమవుతున్న అభ్యంతరాలు అపోహలేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఉదాహరణగా తీసుకుంటే, ప్రస్తుతం ఉన్న సుమారు 25 లోక్‌సభ స్థానాలు భవిష్యత్తులో దాదాపు రెండింతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించే విధానమని వివరించారు. డిలిమిటేషన్ ప్రక్రియపై అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదని, బిల్లులోని నిబంధనలు పరిశీలిస్తే ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతిపదికన స్థానాల పెంపు స్పష్టమవుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా సమాన ప్రతినిధిత్వాన్ని బలోపేతం చేసే ఈ బిల్లును తీసుకువచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషిని ప్రశంసించారు. దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమైన సంస్కరణలను ధైర్యంగా అమలు చేస్తున్న నాయకత్వంగా ఆయన నిలుస్తున్నారని అన్నారు. అదేవిధంగా, సమతుల్య అభివృద్ధి--సమాన అవకాశాల సాధనకు కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, జాతీయ దృక్పథం ఈ సందర్భంలో స్పష్టమవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ దేశ ప్రయోజనాలతో సమన్వయం చేసే నాయకత్వం ఆయనదేనని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డిలిమిటేషన్ బిల్లుతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా మహిళల సాధికారతకు కేంద్రం కట్టుబడి ఉందని, ఈ నిర్ణయాలు దేశ రాజకీయ వ్యవస్థలో నూతన మార్పులకు నాంది పలుకుతాయని చెప్పారు. సమాన ప్రతినిధిత్వం, ప్రజాస్వామ్య పటిష్టతకు దోహదపడే ఈ బిల్లులను అన్ని వర్గాల ప్రజలు స్వాగతించాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# మహిళల గౌరవంపై మాట్లాడే ముందు క్షమాపణ చెప్పాలి: వరుదు కళ్యాణి

**భీమిలి,సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 16**


వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మహిళల సంక్షేమం, భద్రతపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళల పక్షపాతి అని పేర్కొంటూ, ఆయన పాలనలో మహిళలకు 'గోల్డెన్ పిరియడ్' లభించిందన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టం, దిశ యాప్, ప్రత్యేక పోలీస్ స్టేషన్లు వంటి చర్యలు తీసుకువచ్చామని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని, ముఖ్యంగా అమ్మ ఒడి, చేయూత, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు దీనికి ఉదాహరణలని చెప్పారు. అలాగే స్థానిక సంస్థల్లో 50 శాతానికి పైగా మహిళలకు అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. మహిళా బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఇక ప్రతిపక్షాలపై కూడా ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని పేర్కొంటూ, కూటమి పాలన మహిళలకు 'డార్క్ పిరియడ్'గా మారిందన్నారు. సాక్షాత్తు ఎంపీగా ఉన్న శబరిని సీఎంవో అధికారి అవమానించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించలేదని విమర్శించారు. మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసే చరిత్ర టీడీపీదేనని ఆరోపిస్తూ, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని చంద్రబాబును మహిళా ఎంపీ



శబరి నిలదీయాలని సూచించారు. సోషల్ మీడియాలో మహిళలను అవమానించే చర్యలు టీడీపీ వర్గాలవేనని పేర్కొన్నారు. మహిళల గౌరవంపై మాట్లాడే ముందు క్షమాపణ చెప్పాలని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

# మట్టిలో మాణిక్యం... చదువుల సరస్వతి...రత్న శ్రీ

## జిల్లా రవాణా శాఖ అధికారి





**కాట్రేనికోన సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16 :**

మట్టిలో మాణిక్యం... చదువుల సరస్వతి... డేగల రత్న శ్రీ అని అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాసరావు కొనియాడారు. ప్రభుత్వ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యధికంగా 974 మార్కులను సాధించి తన ప్రతిభను కనబరిచిన రత్నశ్రీ మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన సూచించారు కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామపంచాయతీ చెందిన డేగలకిషోర్ విశాల దంపతుల కుమార్తె రత్నశ్రీ .మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన చదువుల సరస్వతి తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులని ఆయన అన్నారు రత్నశ్రీ వంటి పిల్లలు పుట్టడం తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. తొలిత రత్నశ్రీ లాంటి విద్యార్థిని కన్నందుకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. పేదరికం చదువుకు అడ్డు రాదని నిరూపించిన రత్నశ్రీకి అభినందనలు తెలియజేశారు. మొక్కను కానుకగా అందజేశారు.

# గిరిజన సమస్యలపై గ్రామ స్థాయిలోనే పరిష్కారం కావాలి

## కాంగ్రెస్ నేతల తీవ్ర ఆందోళన, చర్యలకు పిలుపు




**పాడేరు, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**


కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ చటారి సాయి బాబా ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ నిశాంతి మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన స్వాగతం తెలిపారు. గిరిజన ప్రజలకు సేవ చేయడానికి బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు తెలిపారు. జిల్లాలో విద్య, వైద్యం వంటి ప్రధాన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అల్లూరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో అంబులెన్స్ కొరత కారణంగా ఇటీవల గిరిజన బాలుడు మరణించడం దురదృష్టకరమని అన్నారు. అంబులెన్స్ సౌకర్యం సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాడేరు ప్రధాన రహదారి విస్తరణ జరగకపోవడం వల్ల 108 అంబులెన్స్ సేవలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీని వల్ల గిరిజనుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. మండల కేంద్రాల్లో గిరిజన హక్కుల చట్టాలు సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు. 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, కొంతమంది రెవెన్యూ అధికారులు ప్రోత్సాహం అందిస్తున్నారని ఆరోపించారు. పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు పరిష్కారం కాకుండా ఫిర్యాదులకే పరిమితమవుతున్నాయని తెలిపారు. పీజీఆర్ఎస్‌లో భూ సమస్యలు, తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, పెన్షన్ వంటి అనేక సమస్యలపై అర్జీలు పెడుతున్నప్పటికీ పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న ఐఏఎస్ అధికారులు ప్రతి మండల కేంద్రానికి వెళ్లి, గ్రామ స్థాయిలో స్పందన కార్యక్రమాలు నిర్వహించి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించి గిరిజనులు, గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పి చిన్నస్వామి, చిట్టం నాయక్, బల్ బ్రదర్ తదితరులు పాల్గొన్నారు.

# జన గణన చేయ గణనలో అందరూ భాగస్వాములు కావాలి

## కాకినాడ ఆర్డీవో మల్లిబాబు

**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలి అని ఒక ప్రకటనలో తెలిపారు. స్వీయ గణనలలో భాగంగా కాకినాడ ఆర్డిఓ మల్లి బాబు ఆన్లైన్లో హౌస్ హోల్డ్ స్వీయ గణనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వీయ గణన 2027 ప్రకారం ఈనెల 16 నుండి 30వ తారీఖు వరకు హౌస్ హోల్డ్ స్వీయ గణనలో పాల్గొనాలని తదుపరి మే ఒకటి నుండి 30వ తేదీ వరకు జన గణనలో అందరూ భాగస్వాములు కావాలని తెలియపరిచారు.



## నూతన టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యంనకు అయినవిల్లి టీడీపీ శ్రేణుల ఘన సన్మానం



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

తెలుగుదేశం పార్టీ నూతన జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన సీనియర్ నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం ని అయినవిల్లి మండలానికి చెందిన టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు వస్కా చంద్రరావు (శ్యామ్) సయ్యపరాజు సత్యనారాయణ రాజు (సత్తిబాబు రాజు), కల్లేపల్లి వెంకట సుబ్బరాజు, మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి అంజిబాబు, బిక్కిన వీరేశ్వర జయకుమార్ (బాబీ), వేటుకూరి శివరామ కృష్ణరాజు (రమేష్ రాజు), విప్పర్తి గోపాలకృష్ణ, తోటకూర నాగ జోగి వర్మ,, కాకర్ల లక్ష్మణ్ తదితరులు రెడ్డి సుబ్రహ్మణ్యం ని కొత్తపేటలోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా నాయకులంతా ఆయనకు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కీలక పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇది ఉమ్మడి గోదావరి జిల్లాలకే గర్వకారణమని కొనియాడారు.

## అంకిరెడ్డిపల్లి భైరవేశ్వర స్వామి గుడికి సిసి రోడ్డుకు భూమి పూజ



**పెద్ద తిప్ప సముద్రం సిటిజన్ టైమ్స్ రిపోర్టర్ ఏప్రిల్ 16**

పిటిఎం మండలం అంకిరెడ్డిపల్లి పంచాయతీ భైరవేశ్వర స్వామి గుడికి ఎన్నో ఏళ్ల నుండి దారి లేక భక్తులుఇబ్బంది పడుతున్న సమయంలో తెలుగుదేశం గవర్నమెంట్ లో కోటి 22 లక్షలతో రోడ్డుపనులకు మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు తెలుగు యువత అధ్యక్షుడు రమేష్ రెడ్డి మల్లెల తాజా మాజీ సర్పంచ్ శ్రీకంఠ రెడ్డి చంద్రశేఖర్ నాగిరెడ్డి నారాయణరెడ్డి ముని రెడ్డి రాజేష్ రెడ్డి జనసేన నాయకులు ఎం ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కూటమి నాయకులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై భూమి పూజ చేయడం జరిగింది.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డిస్ట్రిక్ట్ డైరెక్టర్ గా పాలపర్తి...



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 16:**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి గ్రామస్థులు పాలపర్తి శేఖర్ బాబు ను ప్రఖ్యాతి చెందిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియావారు జిల్లా డైరెక్టర్ గా నియమించారు. 2027ఏప్రిల్ వరకు తాను బాధ్యతలను కలిగి ఉంటారనీ, జిల్లాలో ఎక్కడ మానవ హక్కులకు భంగం కలవకుండా తగు చర్యలు తీసుకోవడం లో బాధ్యత వహించ వలసి ఉంటుందని, మానవ విలువలు కాపాడడంలో శేఖర్ బాబు ప్రముఖ పాత్రను పోషించారని, ఆయనకు ధ్రువ పత్ర బహుకరణ సమయంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు ఆయనకు తెలిపారు. తనను నమ్మి ఈ బాధ్యతను తనకు అప్పగించిన నందుకు సంతోషిస్తూ తన సాయ శక్తుల మానవాళి వికాసంకై తనవంతు పాత్రను సమర్థంగా చేస్తానని, మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు తనని అన్ని వేళలాప్రత్యక్షంగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. తనను ఎన్నిక చేసిన అధికారులకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం

## డిమాండ్‌కి తగిన ఇసుక సరఫరా చేయాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

భవన నిర్మాణ రంగానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకమైన విధానంలో డిమాండ్ మేరకు ఇసుకను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత శాఖలను దేశించారు. గురువారం కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ సభ్యు లతో చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యా ప్తంగా రుతుపవనాల సీజన్ వర్షాకాలంలో సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నులు భవన నిర్మాణ రంగా అవసరాలకు నిల్వ లు చేయాలని ఆదేశించారు. జొన్నాడ ఇసుక స్టాక్ పాయింట్ వద్ద 1 . 5 లక్షలు మెట్రిక్ టన్నులు, కపిలేశ్వ రపురంలో 1 లక్ష మెట్రిక్ టన్నులు, రావులపాడు వద్ద నాలుగు లక్షలు, ఆల మూరు నందు రెండు లక్షలు మెట్రిక్ టన్నులు నిల్వలు ఉంచాలన్నారు. 5 మాన్యువల్ ఇసుక రీచులకు టెండర్లు ఖరారుకు గుత్తేదారులు రానందున వాటిని సెమీ మేకనైజ్డ్ రీచ్యువల్ గా మార్చి టెండర్లు పిలవాలన్నారు .పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలు సంబం ధించి పనులను వేగవంతం చేయాలన్నారు. టాస్క్ ఫోర్స్ టీములు నియ మించి వారంలో కనీసం ఒకసారి తనిఖీ చేసేందుకై చర్య లు గైకొనాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ప్రజలు కూడా అక్రమ రవాణా గురించి సమాచారం అందించి ప్రభుత్వానికి సహకరించా లన్నారు.?జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ రంగ డిమాండుకు ఆనుగుణం గా ఇసుక పారదర్శకంగా సరఫరా కావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక లభ్యత, సరఫరా, అక్రమ రవాణా నిరోధానికి తీసుకో వాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకు న్నారు.?నిరంతర పర్య వేక్షణ లో



భాగంగా జిల్లా లోని అన్ని ఇసుక రీచ్‌లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వకాలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిం దన్నారు. ప్రభుత్వం నిర్ణ యించిన ధరలకే వినియో గదారులకు ఇసుక అందే లా చూడాలని, ఎక్కడైనా అధిక ధరలకు విక్రయిస్తే సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.?అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలపై నిఘా ఉంచేందుకు జిల్లా సరిహద్దుల్లోనూ, ప్రధాన రహదారుల్లోనూ చెక్ పోస్టులను బలోపేతం చేయాలని పోలీసు, రెవెన్యూ శాఖలకు సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ఇసుక కొరత రాకుండా ముంద స్తుగా స్టాక్ పాయింట్లలో తగినంత నిల్వలు ఉంచేందుకు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు ఇసుక రవాణా చేసే వాహనాలు తప్పనిసరిగా అనుమతు



జీపీఎస్ ట్రాకింగ్ వ్యవ స్థను అనుసంధానం చేయాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి మమ్మీ పి భాగ్యవతి, డిటిఓ డి శ్రీనివాసరావు భూగర్భ గనుల శాఖ ఏడి బి అశోక్ కుమార్ జల వనరుల శాఖ డి ఈ సుబ్బారావు,ఆర్ అండ్ బి ఎస్ సి బి రాము, డిపిఓ శాంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధిష్ఠానం మెప్పుతో ఆరు నెలల్లోనే అధికార ప్రతినిధి -అమూల్య గొల్లపల్లి..





**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 16:**

డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు నియోజకవర్గం అంటే ఒక గుర్తింపు అని ఏపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా గొల్లపల్లి అమూల్య ను నియమించిన సందర్భంగా సఖినేటిపల్లి మండలం అంతర్వేది లో కొలువైయున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం ను గొల్లపల్లి అమూల్య తన కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య శ్రేణులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు ఘన స్వాగతం పలికి, వేదాశిర్వాదం అందించారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ రాజోలు ఇంచార్జిగా ఆరు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన నాపై మరింత నమ్మకం ఉంచి రాష్ట్ర అధికార ప్రతినిధిగా కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీపై సంపూర్ణ విశ్వాసంతో, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ రాజోలు నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. అలాగే క్షేత్ర స్థాయిలో సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతానని, పార్టీని ప్రజల మధ్యకు తీసుకెళ్లి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి తనవంతు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చిటికెన రామ్మోహన్ రావు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రంధాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ, ఏపి రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, తాడి సత్యనారాయణ, కోటిపల్లి రత్నమాల, డి వాసు, ఎం సూరిబాబు, రాజు, తదితరులు పాల్గొనారు.

## అమలాపురం పురపాలక సంఘం కార్యాలయంలో జనగణనపై సిబ్బందికి శిక్షణ



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**


పురపాలక సంఘ కార్యాలయంలో తేది: ఏప్రిల్ 15,2026 నుండి మే నెల 17వరకు మొదటి బ్యాచ్ సిబ్బందికి భారత ప్రభుత్వం చేపట్టే గృహాల జాబితా గృహ జనగణన ప్రక్రియ, స్వయం గణనపై శిక్షణ ప్రారంభించడం జరిగినది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని అమలాపురం పురపాలక సంఘం కమీషనర్ వి.నిర్మల్ కుమార్ ప్రారంభించారు. మాస్టర్ ట్రైనర్స్ "బి.వి.ఎస్.సి.పోలిశెట్టి, ఎమ్.ఎస్.ఎన్.ఎస్.సాయి శ్రీనివాస, జి.రవి శ్రీనివాస్, జనగణనపై పూర్తి స్థాయిలో సిబ్బందికి (స్వర్ణ వార్డు కార్యదర్శులకు), సూపర్ వైజర్లకు (మున్సిపల్ సిబ్బందికి) శిక్షణ ఇచ్చారు. ఈసారి జరగబోయే డిజిటల్ జనగణన ప్రక్రియ గురించి, మొదటి దశలో గృహాల గణన (ఇళ్ళ లెక్కింపు), వాటిలో వసతుల గణన గురించి, స్వీయ గణన విధానం గురించి క్షుణ్ణంగా సిబ్బందికి వివరించారు. సిబ్బంది అందరు కూడా ఇండ్ల వివరాలు, ఇండ్లలో ఉన్న వసతుల వివరాలు ఖచ్చితంగా, ఎటువంటి దోషాలు లేకుండా నమోదు చేయాలని, జనగణనపై ముందుగా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని తెలియజేశారు. నేటి నుండి ఈ నెల 30వ తేదీ వరకు వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవడానికి భారత ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఇండ్ల యజమానులు, పట్టణ ప్రజలు ఆన్లైన్ లో స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చునని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీవో ,బి.రాణి సంయుక్త, మున్సిపల్ మేనేజర్, డి.ప్రభాకర రావు పాల్గొన్నారు.

## డిజిటల్ జనగణన పై అధికారులు అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని పిలుపు నిచ్చారు. నేటినుండి దేశ వ్యాప్తంగా ప్రారంభమైన భారతదేశ 17 వ విడత జాతీయ జనగణన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం డిజిటల్ జనగణన (స్వీయ గణన) లో భాగంగా కుటుంబ వివరాలను రిజిస్టర్ చేసి విజయవంతంగా ప్రక్రియను పూర్తి చేశారు. డిజిటల్ విప్లవం లో భాగంగా తొలి సారిగా నిర్వహిస్తున్న ఈ 17వ విడత జనగణన పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతోందని, ఇది పారదర్శకతను, వేగాన్ని పెంచుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు లేదా కంప్యూటర్ల ద్వారా ప్రభుత్వ పోర్టల్‌లో లాగిన్ అయ్యి, తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సదుపాయం నేటి నుండి అందు బాటులోకి వచ్చిందన్నారు. తొలి దశలో ఈ నెల 30 వరకు ఈ సదుపాయం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ పద్ధతి ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసి, ఈ ప్రక్రియ ఎంత సులభమో ప్రజలు గుర్తించి ప్రతి ఒక్కరూ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డేటా భద్రత కలిగిన ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములై జనాభా గణనకు పూర్తిగా సహకరించాలన్నారు. ప్రజలు అందించే వివరాలు అత్యంత గోప్యంగాఉంచ బడతాయని, ఎటువంటి అపోహలకు లోను కాకుండా ఖచ్చితమైన సమగ్ర సమా చారాన్ని అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పథకాలకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమన్నారు జనగణన ద్వారా సేకరించిన గణాంకాల



ఆధారంగానే భవిష్యత్తులో విద్యా, వైద్య, మౌలిక సదుపాయాల కల్పన,సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు ఈ జాతీయ బాధ్యతలో పాలు పంచుకోవాలన్నారు. స్వీయగణన పద్ధతిని ఉపయోగించుకోవడం ద్వారా సమయం ఆదా అవ్వడమే కాకుండా, ఖచ్చితమైన సమాచారం ప్రభుత్వానికి అందుతుందన్నారు. చివరగా, జిల్లాలోని విద్యావంతులు, యువత, స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు ఈ డిజిటల్ జనగణనపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. నిర్దేశించిన గడువులోగా జిల్లా లో 100% జనగణన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్ధ గణాంకాధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఎస్ఎన్ వర్మకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకంపై కార్యకర్తల్లో ఆనందోత్సవాలు

**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 16 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి వెన్ను దన్నుగా ఉంటూ పార్టీలోనే ఉంటూ ఎటువంటి పదవిని ఆశించకుండా నిరంతరం ప్రజల్లో కొనసాగే ఏకైక నాయకుడు మాజీ శాసనసభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అలాంటి నాయకుడికి పార్టీ అధిష్టానం టిడిపి అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వర్మ నిస్వార్థ సేవలకు గాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడంపై టీడీపీ పార్టీ శ్రేణులు అందరూ ఆనందోత్సవాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు నియోజవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నూతటి ప్రకాష్ ప్రత్యేకంగా ఎస్ వి ఎస్ ఎన్ వర్మను శాలువాలు తో సన్మానించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేయించి తన నాయకుడిపై ఉన్న తన అభిమానాన్ని చాటి చెప్పుకున్నాడు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నియోజవర్గ ప్రెసిడెంట్ నూతటి ప్రకాష్ మాట్లాడుతూ కంటెంట్ ఉన్న వాడికి ఎటువంటి బ్యాగ్రౌండ్ అవసరం లేదని, అందరివాడైన వర్మను వెతుక్కుంటూ పదవులు వాటి అంతటవే వస్తాయని దానికి నిర్వచనమే ఆయనకి ఈ పదవి రావడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్మ యూత్ నవీన్ ,సతీష్, నల్ల బాబు, ప్రకాష్, నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 22 నెలల్లో రూ.40 కోట్లతో రామచంద్రాపురం అభివృద్ధి

## ఒక్కరోజే రూ.68 లక్షలుతో 13 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

రామచంద్రాపురం మునిసిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ప్రజా సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు పనులను ప్రారంభిస్తూ పట్టణ అభివృద్ధికి మరింత వేగం తీసుకువచ్చారు. గడిచిన 22 నెలల్లో రామచంద్రపురం పట్టణంలో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి సుభాష్ వెల్లడించారు. మున్సిపల్ సాధారణ నిధులు 14 కోట్లు,15వ ఆర్థిక సంఘం నిధులు 2.40 కోట్లు, ప్రత్యేక నిధులు 3 కోట్లు, రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రకటించిన 3 కోట్లు, ప్రత్యేక నిధులు రెండు పాయింట్ 2.25 కోట్లు తో అభివృద్ధి చేశామన్నారు. పట్టణంలో త్రాగునీరు పైపులైన్లు కోసం అమృత్ 2.0 పథకం కింద 15.75 కోట్లు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో నిర్వహిస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిలో భాగంగా గురువారం ఒక్కరోజే రూ.68 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టమని మంత్రి సుభాష్ వెల్లడించారు.

**వార్డుల వారీగా పనుల వివరాలు, వ్యయం:**

16వ వార్డు – వెటర్నరీ కాలేజ్ వద్ద సీసీ డ్రెయిన్ నిర్మాణం – రూ.5,04,027.

17వ వార్డు – ముచ్చిమిల్లి బ్రిడ్జి వద్ద పాఠశాల ముందు సీసీ రోడ్ – రూ.3,87,978.

9వ వార్డు – వైష్ణవి స్కూల్ వీధిలో సీసీ డ్రెయిన్ – రూ.4,44,211.

11వ వార్డు -- బ్రాడిపేటలో దోబీఖానా, వాషింగ్ ప్లాట్‌ఫార్మ్, వాటర్ ట్యాంక్ రూ.5,11,415.

23వ వార్డు -- శివాలయం వీధిలో సీసీ రోడ్లు -- రూ.5,48,023.

24వ వార్డు -- కుమ్మర్ల వీధిలో డ్రెయిన్, రోడ్, కల్వర్ట్ పనులు -- రూ.4,68,315.

26వ వార్డు -- సీసీ రోడ్ ఃడ్రెయిన్ నిర్మాణం – రూ 5,37,126.

28వ వార్డు -- రామదుర్గ వీధిలో సీసీ రోడ్ రూ.5,02,577.

28వ వార్డు -- డ్రెయిన్ నిర్మాణం --రూ.3,96,369.

1వ వార్డు –డంపింగ్ యార్డ్ వద్ద నీటి సరఫరా – రూ.2,50,982.

1వ వార్డు -- సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ –రూ.4,18,495.

1వ వార్డు –టిడ్కో అపార్ట్మెంట్స్ వద్ద ఓపెన్ జిమ్ పరికరాలు – రూ.3,76,592.

5వ వార్డు -- వైఎస్ఆర్ నగర్ మెయిన్ రోడ్ మరమ్మతులు -- రూ.3,77,054.,

మొత్తం పనుల అంచనా విలువ: 68 లక్షలు, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో 16 లక్షలతో డయాలసిస్ యూనిట్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 8 లక్షలతో లెప్రసీ కాలనీలో ఇల్లు రిపేరు పనులు, సుమారు 3500 మంది నిరుద్యోగులకు ఉద్యోగమేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించమన్నారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా రామచంద్రపురం పట్టణంలో మరిన్ని మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ప్రతి వార్డులో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపడుతూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జెనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్ ఆర్ రాజు, మున్సిపాలిటీ డి ఈ శ్రీకాంత్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు,సలాది నాయుడు, గరికపాటి సూర్యనారాయణ,కంచుమర్తి బాబురావు, కావల నానాజీ, నారపురెడ్డి బలరాం,కడియాల రాఘవన్, గడి గోవిందు,కట్టా నాగేశ్వరావు,దిగుమర్తి వీరబాబు, గొల్లపల్లి కృష్ణ, మురళి, మేడిశెట్టి సూర్య నారాయణ, పలివెల రాజు,రెడ్డి సురేష్, గుబ్బల రమణ, దేవరపల్లి చక్రి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయ లక్ష్మి, దొమ్మలపాటి విజయ లక్ష్మి,బళ్ళ లక్ష్మి, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా అధినాయకుడిని కోసం మాట్లాడే అర్హత నీకు లేదు అంబర్ పేట శ్రీనివాసు యాదవ్ నోరు అదుపులో పెట్టుకో

### కార్పొరేషన్ డైరెక్టర్ దాసరిభవాని శంకర్



**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 16 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం నియోజకవర్గ శ్రీనివాస్ యాదవ్ బీసీ కులం అంటే నువ్వు ఒక్కడివేనా నువ్వే ఏమైనా ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడు తున్నావు నీకు ఏమి తెలుసు నీతి నిజాయితీ క్రమ శిక్షణకు మారుపేరైన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గురించి,బడుగు బలహీన వర్గాల, కులాల అభివృద్ధి ఆయన సిద్ధాంతాలు మరియు జనసేన పార్టీ ధ్యేయం.కుల ప్రస్తావన లేని పార్టీ మా జనసేన పార్టీ, మంగళగిరిలో నువ్వు బిసిల ముద్దు బిడ్డ అని మద్దతు తెలిపిన రామచంద్ర యాదవ్ కి మా పార్టీలోనే కదా అయ్యా తనకి అసెంబ్లీ స్థానం కోసం టికెట్ ఇచ్చాము.బీసీలని మొదటి గుర్తించింది.ఎవరైన వున్నారంటే అది మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్,మీరు రాజకియంగా ఎదగాలనే ఆరాటంలో ఏ ఒక్కరు పట్టించుకొకపోవడంతో మీరు చేసే దీక్ష పబ్లిసిటీ కోసం ఎవరినో ఉద్దేశిస్తూ మాట్లాడితే దేశం మొత్తం తెలుస్తది అని మీరు అందరూ కూడబలుకొని పిచ్చి వాగుడు వాగుతారా శ్రీనివాస్ యాదవ్,నేను కాదు ఆంధ్ర రాష్ట్ర బీసీలు అందరూ ఎంతో సంతోషంగా ఉన్నావంటే దానికి కారణం మా పవన్ కళ్యాణ్, ఒరేయ్ పిచ్చి కుక్క అరేయ్ శ్రీనివాస్ యాదవ్ అని మేము ఇష్టం సారంగా మాట్లాడతాం కానీ మా పవన్ కళ్యాణ్, మా పార్టీ మాకు నేర్పిన విధానం,సంస్కారం అడ్డు వస్తుంది,చేతిలో మైక్ నోరు వుంది కదా అని పబ్లిసిటీ కోసం ఇష్టానూసారంగా వాగితే ఈ సారి మైక్ పట్టుకోవడానికి కూడా భయం పుట్టేలా చేస్తాం అని అన్నారు.ఇకమీదటైనా నోరు అదుపులో పెట్టుకుని ఉంటే బాగుంటుందని అన్నారు.

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోర్ట్ (రాజమండ్రి) ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి సునీత గంధం ని మర్యాద పూర్వకంగా కలిసిన కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 16**

గురువారం సాయంత్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోర్ట్ రాజమండ్రి లో ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి సునీత గంధంని జిల్లా జడ్జి కోర్టు ఛాంబర్ లో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ హరేంధిర ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపి, జిల్లా న్యాయ సేవల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా, ఇటీవల కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి తనను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ . హరేంధిర ప్రసాద్ ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోర్ట్ (రాజమండ్రి)ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి సునీత గంధం అభినందనలను ,అల్ ది బెస్ట్ తెలిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



## లొల్లలాకులు కాలువల మరమ్మత్తు రోడ్డు విస్తరణ కు 72.2 కోట్లు ప్రభుత్వ నిధులు కేటాయింపు -జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

ఆత్రేయపురం మండలం లొల్లలాకులు కాలువలు మూసివేత క్లోజర్ సమయంలో మరమ్మతు ఆధునీకరణ, రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ 74.2 కోట్లు కేటాయిం చిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు గురువారం ఈ మేరకు రెవెన్యూ రవాణా జలవనురుల శాఖలతో స్థానిక కలెక్టరేట్లో సమా వేశం నిర్వహించి లొల్ల లాకులు బొబ్బర్లంక –రావులపాలెం 12.5 మీటర్ల వెడల్పుతో రాష్ట్ర రహదారి విస్తరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.షట్టర్లు లాకులు వద్ద మరమ్మత్తు ఆధునీ కరణ పనుల ప్రతి పాదనలపై అధికారులతో సమీక్షించారు. ఈనెల రెండో తేదీన ఈ యొక్క పనులకు గాను పరిపాలన అనుమతి లభించిందన్నారు.లాకులు డిజైను డ్రాయింగు పనులకు సంబంధించి ప్రతిపాదనలు చీఫ్ ఇంజనీర్ ఆధ్వర్యంలోని సెంట్రల్ డిజైనర్గనేషన్స్ కు సమర్పిం చడం జరిగిందన్నారు. రోజురోజుకు వాడపల్లి శ్రీ వెంకటే శ్వర దేవస్థానం భక్తుల తాకిడి పెరుగుతున్న నేప థ్యంలో రాష్ట్ర రహదారిగా రావులపాలెం– బొబ్బర్లంక రహదారిని తీర్చిదిద్దడం జరుగుతుందని,ఎక్కువగా ఇసుక రీచులు ఈ రహదారి వెంబడి ఉన్న నేపథ్యంలో సుమారు 32 టన్నుల బరువు గల ఇసుక తరలింపు వాహనాలు సంచ రించే విధంగా డిజైన్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. 12.5 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణకు ప్రతిపాదించామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ



రహదారికి మరింత పటిష్టత చేకూరే విధంగా సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. తొలుతగా జల వనరుల శాఖ ఇంజనీర్లు రూపొందించిన డిజైన్లను ఆయన నిశితంగా పరిశీలించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు డిజైన్ అనుమతులు వచ్చిన పిదప మరొక్క మారు చర్చించి పనులకు టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర రహదారిగా ప్రభు త్వం ప్రకటించిన నేపథ్యంలో ఈ రోడ్డు నిర్మాణం మరింత నాణ్యత ప్రమాణాలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జల వనరుల శాఖ ఈ ఈ కే. వెంకటేశ్వరరావు,జేఈ ప్రసన్న మాధవ్, డి టి వో డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలి...

## రెవెన్యూ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం





**నిమ్మాడ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :16**

రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. 2029 నాటికి ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఇళ్ల పట్టాల పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో అధికారులు సమర్థంగా పనిచేయాలని సూచించారు. కోటబొమ్మాళి మండలం భవానిపురం గ్రామానికి చెందిన పేద లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడంలో గృహ నిర్మాణం కీలకమని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లించాల్సిన సుమారు రూ.900 కోట్ల బకాయిలను పెండింగ్‌లో ఉంచడంతో గృహ నిర్మాణ రంగం దెబ్బతిన్నదని ఆయన ఆరోపించారు. ఆ బకాయిలన్నింటినీ చెల్లించే బాధ్యతను ప్రస్తుత ప్రభుత్వం స్వీకరించిందని స్పష్టం చేశారు. అలాగే, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్ల పేదలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ఇకపై అలాంటి పరిస్థితులు రాకుండా సమగ్ర ప్రణాళికతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. “ఇది పేదల ప్రభుత్వం” అని మంత్రి స్పష్టం చేస్తూ, పేదలకు న్యాయం చేయడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ముఖ్య బాధ్యత అని అన్నారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి పారదర్శకంగా, వేగవంతంగా ఇళ్లను అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి సహా నాలుగు మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలుగా వర్ధినిడి సుజాత



**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 16 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం పట్టణం వై.యస్.జగన్ ప్రభుత్వహయంలో రాష్ట్ర రాజకీయాలో మహిళలకు ప్రాదాన్యం పెద్ద పీట మహిళా సాదికారత దిశగా ఐదేళ్ళలో వైఎస్.జగన్ ప్రభుత్వం అడుగులు వేసింది.స్థానిక సంస్థల్లో మహిళలకు 50%శాతం రిజర్వేషన్ కల్పించి ఆచరణలో మహిళల రాజకీయ సాధికారతను చేసి చూపించారు. దేశంలోని చట్ట సభల్లో మహిళలకు 33%శాతం రిజర్వేషన్ కల్పించడానికి ప్రదాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేయడం అభినందనీయం మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసిపిసీపీ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపు తుంది.మహిళలకు సమానంగా రాజకీయపదవులు ఇచ్చి గౌరవించే నాయకులు ఎందరుంటారు? మాజి ముఖ్యమంత్రి జగన్ మోహన్ అని మహిళా లోకాన్ని అన్నింటా ముందు వరుసలో నిలిపి ఊహలకు ఆచరణ రూప మిచ్చారు.కందుకూరి గురుజాడ బాటలో నడిచిన నిజమైన మహిళా పక్షపాతి ఒక జగన్.క్యాబినేట్ మొదలు, నామినేటెడ్ పదవులతో సహబాగం వాటా ఇచ్చిన ఘనత జగనది. మంత్రివర్గంలో ఒక ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు, నలుగురు మహిళలకు అవకాశం కల్పించారు.హోమ్ శాఖ మంత్రులుగా రెండుదఫాలలో ఎస్సీ మహిళలలకు అవకాశం ఇచ్చారు.శాసనమండలి ఉప చైర్పుగా ముస్లిం మహిళను ఎంపిక చేసారు.మండల చరిత్రలో ముస్లిం మహిళను ఉప చైరపర్స్ గా నియమించడం ఇదే తొలిసారి.ఇంకా కె.విఉపశ్రీచరణ్, విడదల రజని, ఆర్.కే.రోజా కూడా మంత్రి పదవులతో మంత్రివర్గంలో స్థానం కల్పించారు.రాష్ట్ర మహిళాచీఫ్ సెక్రటరీగాను, ఆతర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గాను నీలంసావ్మాని నియమించారు.స్థానిక సంస్థలో మహిళలకు 50%శాతం రిజరేషన్ కల్పించి.ఇలాంటి అనేకమైన మహిళలకు అవకాశం కల్పించిన ఘనత మా జగనన్నది.అదే జగన్ కి మహిళ పట్ల ఉన్న గౌరవం,వారు రాజకీయంగా సాదికారత సాదించాలన్న దిశలో ఆయన చిత్రశుద్ధితో పని చేసిన తీరుకు నిదర్శనము అని కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి మహిళ అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత అన్నారు.

# స్వీయ గణనతో సమగ్ర సమాచారం

### జనాభా స్వీయ గణన చేసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

### ప్రతి కుటుంబం జనాభా గణనలో నమోదు కావాలి

### మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు



**రామచంద్రపురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

భారతదేశ జనాభా గణన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన స్వగృహంలో స్వీయ గణన పోర్టల్ ద్వారా గురువారం తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఈ స్వీయ గణన విధానాన్ని ప్రతి కుటుంబం వినియోగించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ వివరాలను స్వీయ గణన పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా సమగ్ర, ఖచ్చితమైన జనాభా గణనకు సహకరించవచ్చని మంత్రి తెలిపారు. ఇది దేశ అభివృద్ధికి కీలకమైన అంశమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల సరైన అమలుకు జనాభా గణన ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే జనాభా గణన సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, అవసరమైన సమాచారం సమయానికి అందించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని బాధ్యతా యుతంగా పాల్గొనాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె వి ఆర్ ఆర్ రాజు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనగణన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే



**కందుకూరు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

దేశవ్యాప్తంగా జనగణన గురువారం ప్రారంభమైన నేపథ్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తన కుటుంబ వివరాలను సొంతగా నమోదు చేసుకున్నారు. జనగణన తొలిరోజున ప్రజా ప్రతినిధులతో వివరాలు చేస్తుండగా స్థానిక ఎమ్మెల్యేతో, జిల్లా రెవిన్యూ అధికారి ఓబులేసు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం నుంచి ఈ నెలాఖరు వరకు స్వీయ గణన జరుగుతుందని, వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికి వచ్చి వివరాలు తీసుకుంటారని డిఆర్ఓ తెలియజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, 2027 సెన్సస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వ సిబ్బంది ఇళ్లకు వచ్చినప్పుడు, వారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలన్నారు. అప్పుడే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ కళ్యాణ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పలువురు నేతలు హాజరయ్యారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన





**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో భాగంగా గురువారం గిద్దలూరు పట్టణంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వి మార్ట్ సూపర్ మార్కెట్ తో పాటు పలు అపార్ట్మెంట్లలో అగ్ని ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. షార్ట్ సర్క్యూట్ , గ్యాస్ సిలిండర్లతో అగ్నిప్రమాదాలు వంటివి ఎలా ఎదుర్కోవాలో ప్రజలకు దృశ్య రూపంలో చూపించి అధికారులు వివరించారు. అలానే గోడు పత్రికలను అంటించి ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పశు సంపదతో ఆర్థిక అభివృద్ధి

**జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మురళీకృష్ణ**



**పొదిలి, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

పశు సంపదతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రకాశం జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ చెప్పారు. గురువారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలో జరిగిన పెయ్య దూడల ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 55 గర్భకోశ ఉత్పత్తుల సభలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఆదేశాల మేరకు మేలు జాతి దూడల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పశుపోషకులు కృత్రిమ గర్భకోష దూడల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. అలాగే పశువుల అభివృద్ధి, సంరక్షణ కోసం పశుపోషకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల చర్యల గురించి డాక్టర్ మురళీకృష్ణ అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం దూడల ప్రదర్శనలో పాల్గొన్న రైతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ మంచి కల మని శేఖర్, మాజీ జెడ్పిటిసి టి నరసింహారావు, తెలుగుదేశం నాయకులు ఎస్ యోగి రెడ్డి, సిహెచ్ నర్సారెడ్డి, సిహెచ్ రమణారెడ్డి, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, పశు పోషకులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో చదువుకో తలరాతను మార్చుకో

**కందుకూరు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

ప్రభుత్వ బడిలో చదువుకో.. తలరాతను మార్చుకో అంటూ పట్టణంలోని అమలనాధుని వారిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు గురువారం ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వీధుల్లో తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ లు ఎం. నాగకుమార శర్మ, కె. సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మనబడి - జ్ఞానబాట కార్యక్రమం పేరిట ఈ నెల 10 నుంచి 18 వ తేదీ వరకు విద్యావారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల నమోదు శాతం పెంచడం, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నీ రకాల వసతులను కల్పించిందన్నారు. బడిఈడు పిల్ల లందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ



పాఠశాలల్లోనే అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ముద్దు.. ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ బడి - అమ్మ ఒడి, సర్కారు బడి పిల్లలు సత్తా గలిగిన పిడుగులు, ప్రభుత్వ



బడి లో చేర్చు మీ పిల్లవాడి తలరాత మార్చు, ప్రభుత్వ పాఠశాలలు - మీ పిల్లల భవిత కు పునాదులు, మన ఊరు, మన బడిని మనమే కాపాడుకుందాం.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**కంభం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

కంభం మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ల ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారులు టి. అబ్దుల్ సత్తార్ టి. శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు పాత్ర కీలకమని పేర్కొన్నారు. పాఠశాల మౌలిక వసతుల మెరుగుదలతో పాటు విద్యా ప్రమాణాల పెంపుకు ఆయన తీసుకున్న చర్యలు ఆదర్శనీయమని కొనియాడారు. ఉపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మమ్మ అమలు చేసిన ప్రత్యేక బోధనా విధానాలు విద్యార్థులలో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. ఆమె శ్రద్ధ పట్టుదల వల్ల విద్యార్థులు వివిధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలను విద్యార్థులలో చదవడం, వ్రాయడం, గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడంలో ఈ గుర్తింపు కీలకమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందరినీ మెప్పించారు. అనంతరం చదువులో, క్రీడల్లో మరియు ఇతర సహపాఠ్య కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో పలువురు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీవనోపాధుల ప్రణాళికపై సర్వే పూర్తి చేయాలి

**ఏపిఎం లక్ష్మీనారాయణ**





**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

మండలంలో ఈనెల 24 నుండి 30 వరకు జీవనోపాదుల ప్రణాళికపై సర్వే పూర్తి చేయాలని ఏపిఎం లక్ష్మీనారాయణ అన్నారు మండల కేంద్రంలోని సి.ఎస్.పురం వెలుగు కార్యాలయంలో గురువారం వార్షిక రుణ జీవనోపాధుల శిక్షణా కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు, ఈ నారి, సీఆర్పీలు, వీవోఏలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి సంబంధించిన జీవనోపాధుల ప్రణాళికలో ప్రతి గ్రామ సంఘంలో కనీసం 10 కొత్త, 5 పాత జీవనోపాధులను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 24 నుంచి 30 వరకు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ముందుగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని, కొత్త సభ్యుల నమోదు కూడా గ్రామసభ తీర్మానం ద్వారా జరగాలని చెప్పారు. సభ్యుల అవసరాలను గుర్తించి బ్యాంకులు, స్త్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి వంటి వనరుల ద్వారా రుణాలు పొందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో జీవనోపాధుల అభివృద్ధికి మార్గదర్శకత్వం లభిస్తుందని, మహిళా సంఘాలకు శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మీనారాయణ, సిసి లు ఐ మస్తాన్ రెడ్డి, టి కాశయ్య, యం వి నారాయణమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు బండారు సుబ్బమ్మ, అకౌంటెంట్ సువార్తమ్మ, వివోఏలు, ఎమ్మెస్ ఈసి, ఈనారీలు, సిఆర్పిలు పాల్గొన్నారు

# మహిళా బిల్లు.. చరిత్రాత్మక మలుపు



**మార్కాపురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

భారత ప్రజాస్వామ్య చరిత్రలో దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం' ఒక చరిత్రాత్మక మలుపు అని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నారీ శక్తి వందన్ అధినియం పై బిజెపి మహిళలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీటవేశారని అన్నారు. అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేపట్టి దేశ ప్రజల హృదయాలలో నిలిచిపోతున్నారని చెప్పారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం' ఒక చరిత్రాత్మక మలుపు అన్నారు. ఇది కేవలం ఒక చట్టం మాత్రమే కాదని అబలలు సబలలుగా మారి, దేశ విధాన నిర్ణయాల్లో భాగస్వాములయ్యే సరికొత్త నవశకానికి నాంది అని తెలిపారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని అయితే జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల ప్రాతినిధ్యం చట్టసభల్లో మాత్రం దశాబ్దాలుగా నామమాత్రంగానే ఉండిపోయిందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రయాణం ఒక సుదీర్ఘ పోరాటమాని దాదాపు 27 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఇది చట్టంగా మారుతున్నడంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నాడు. ఈ అసమానతను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మహిళా రిజర్వేషన్ బిల్లు భారత రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మారుస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకురాలు షేక్ షబానా, బిజెపి సీనియర్ నాయకురాలు సరోజిని చెన్నకేశవ స్వామి ఆలయ బోర్డ్ మెంబర్ నారాయణమ్మ, బిజెపి మహిళ నాయకులు మద్దల లక్ష్మి, సిద్ధం కృష్ణవేణి, యాపర్తి సునీత, షేక్ హమీద, గొల్ల అపర్ణ, పూసల ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.



## మార్కాపూరము జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 18న ఏపీటీఫ్ ధర్నా జయప్రదం చేయండి

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఏప్రిల్ 18వ తేదీన జిల్లా కేంద్రమైన మార్కాపురం లో జరుగు ధర్నా కార్యక్రమం గిద్దలూరు జోన్ పరిధిలోని మూడు మండలాల ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని జోన్ కన్వీనర్ టి సుబ్బరాయుడు, జోన్ కో- కన్వీనర్ సిహెచ్ శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు జి శోభన్ బాబు కోరారు . ఏపీటీఎఫ్ డిమాండ్స్ : 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, నాలుగు విడతల పెండింగ్ డీఏ లను ప్రకటించాలి, 12వ పిఆర్సి కమీ షన్ నియమించాలి, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగులకు రావలసిన సరెండర్ లీవ్ లను, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ లోన్లు , క్లోజర్స్ ను వెంటనే చెల్లించాలి, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలుపరచాలి, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యలను పరిష్కరించాలి, ఉపాధ్యాయులను యాపుల నుండి విముక్తి చేయాలి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరం కోసం ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

## "వార్షిక రుణ జీవనోపాదుల సర్వే 2026- 27 పైన శిక్షణ కార్యక్రమం"





**పొదిలి, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

ఈరోజు పొదిలి వెలుగు , డి ఆర్ డి ఏ ఆఫీస్ నందు వార్షిక రుణ ప్రణాళిక మరియు జీవనాపాదులు 2026-27 పైన గ్రామ సంఘము ఓబీలకు,ఞూా లకు , ఈ నారీలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. 2026 -27 ఆర్థిక సంవత్సరంలో గ్రూపు సభ్యులకు బ్యాంకు రుణాలు, శ్రీనిధి ,ఉన్నతి ,సిఐఎఫ్ రుణాలు కావాల్సిన వారికి ఈ జీవనోపాధిలా సర్వేలో నమోదు చేసుకోవాలి, ఇందులో నమోదు చేసుకున్న వారికి ఈ ఆర్థిక సంవత్సరంలో రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఏపిఎం గోపాలకృష్ణ తెలపడం జరిగింది, ఏప్రిల్ 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రూపు సభ్యురాల వారీగా సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో కనీసం 20 జీవనోపాదులు ఏర్పాటు చేయాలని తెలపడం జరిగింది. ఇందులో ఏపిఎం గోపాలకృష్ణ, సీసీలు దాసు, రాజయ్య , వెంకట రెడ్డి మండల సమైక్య అధ్యక్షురాలు మెహరున్నిషా బేగం,సెక్రెటరీ అరుణ, ట్రెజరీ సులోచన అకౌంటెంట్ శ్రీదేవి,శ్రీనిధి మేనేజర్ బాలు నాయక్ పాల్గొనడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్**



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 16**

నేడు శుక్రవారం ఉదయం 6:00 గం.ల నుండి 11:00 గంటల వరకు 132/33కేవీ గిద్దలూరు సబ్ స్టేషన్ సాంకేతిక మరమత్తుల కారణంగా గిద్దలూరు మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలలోను, కొమరోలు మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలలోను అలాగే రాచర్ల మండలంలోని యడవల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలలో గృహ విద్యుత్, వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు. డి ఈఈ వై బి శేషగిరి ఒక ప్రకటనలో తెలిపారు .ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము. కావున ప్రజలు గమనించి సహకరించాలని ఆ ప్రకటంలో తెలిపారు.

# ఒకరితోనే డేటింగ్ అతడితోనే పెళ్లి!





ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి వ్యక్తిగత జీవితంపై పూర్తి క్లారిటీతో ఉందా? అంటే అవుననే అనాలి. నేటి తరం యువత డేటింగ్ సంస్కృతిపై భిన్నమైన అభిప్రాయాలతో ఉన్నప్పటికీ కృతి మాత్రం పాత తరం విలువలకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొచ్చింది. తాను ఎవరితోనైనా డేటింగ్ చేస్తే? అది కేవలం పెళ్లి కోసమే ఉంటుందని ఒకరితోనే ప్రేమ.. అతడితోనే జీవితం అనే సూత్రాన్ని తాను నమ్ముతానని వెల్లడించింది. ఈ వ్యాఖ్యలు ఆమెలోని పరిణతిని, సంప్ర దాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చాటుతున్నాయి. ప్రేమ , పెళ్లి విషయంలో కృతి శెట్టికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉన్నట్లు కనిపిస్తుందని ఆమె మాటలతో అర్ధమవుతుంది. ప్రస్తుతానికి కృతిశెట్టి దృష్టి సినిమాలపైనే ఉందని మరో ఐదేళ్ల వరకు ప్రేమ లేదా పెళ్లి అనే ఆలోచనే తన దరిదాపుల్లోకి రాదని స్పష్టం చేసింది. ఐదేళ్ల తర్వాత మాత్రమే తన వ్యక్తిగత జీవితం గురించి ఒక నిర్ణయం తీసుకుంటానని అప్పటి వరకు తన శక్తిని, సమయాన్ని నటనకే కేటాయిస్తానని పేర్కొంది. ప్రేమ అనేది ఒక బాధ్యత అని సరదా కోసం చేసే పని కాదని కృతి అభిప్రాయపడింది. తాను పెళ్లాడబోయే వ్యక్తి తనను అర్థం చేసుకునేవాడై, తన వృత్తిని గౌరవించే వాడై ఉండాలంది. డేటింగ్ పేరుతో సమయాన్ని వృధా చేయడం కంటే ఒకే వ్యక్తితో బలమైన బంధాన్ని ఏర్పరచుకోవడమే ఉత్తమమని అమ్మడు నమ్ముతోంది. గ్లామర్ ప్రపంచంలో ఉంటూ ఇంతటి స్థిరమైన ఆలోచనలు కలిగి ఉండటం విశేషం. కెరీర్ ప్రారంభంలోనే ఇలాంటి స్పష్టత ఉండటం వల్ల వృత్తిపరంగా ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉంది. చాలామంది నటీమణులు కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు రూమర్ల బారిన పడుతుంటారు. అయితే కృతి శెట్టి ముందే ఇలాంటి ప్రకటన చేయడం ద్వారా అనవసరమైన గాసిప్స్‌కు చెక్ పెట్టినట్లయింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లోనూ అవకాశాలు దక్కించుకుంటున్న మంగళూరు భామ నటనతో ప్రేక్షకులను మెప్పించడమే పరమావధిగా భావిస్తుంది.కృతి శెట్టి కెరీర్ పై ఉన్న స్పష్టతతో ఇటు నిర్మాతలకు, అటు అభిమానులకు ఒకరకమైన భరోసా ఇచ్చినట్లే. ఐదేళ్ల పాటు కేవలం వెండితెరపైనే కనిపిస్తానని చెప్పడం ఆమె అంకితభావాన్ని సూచిస్తోంది. దీంతో నిర్మాతలు నిశ్చింతగా సినిమాలు చేసుకోవచ్చు. కృతి శెట్టి ఫాలోవర్స్ అమ్మడి కోస ప్రయత్నాలు చేయోచ్చు. ఈ బ్యూటీ నటించిన ఎల్ ఐ కె సినిమా కొన్ని గంటల క్రితమే రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయంపై అమ్మడు చాలా ఆశలే పెట్టుకుంది. అలాగే తెలుగులోనూ ఓ అగ్ర హీరో ప్రాజెక్ట్ కు సైన్ చేసింది.



# పంజాబ్ vs ముంబై మధ్య కీలక పోరు.. ఏ జట్టు గెలుస్తుందో తెలుసా!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో నేడు అసలైన మజా షురూ కానుంది! ఒకవైపు వరుస విజయాలతో 'అన్‌స్టాపబుల్'గా దూసుకెళ్తున్న పంజాబ్ కింగ్స్ , మరోవైపు తన సొంత గడ్డపై ఫామ్ కోసం వెతుకుతున్న ముంబై ఇండియన్స్ . ఈ రోజు రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ గత ఏడాది క్వాలిఫైయర్-- 2 పోరును గుర్తుకు తెస్తోంది.

**పిచ్ రిపోర్ట్:**

వాంఖడే పిచ్ ఎప్పుడూ బ్యాటర్లకు స్వర్గధామం.. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన గత రెండు మ్యాచ్‌ల్లోనూ ఇరు జట్లు 220 పరుగుల మార్కును దాటాయి. గత మ్యాచ్‌లో ఇక్కడ 462 పరుగులు నమోదయ్యాయి. ఈ రోజు కూడా స్టేడియంలో బౌండరీల వర్షం కురిసే అవకాశం ఉంది. ఇక్కడ ఛేజింగ్ చేయడం సులభం కాబట్టి, టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

**విజేత ఎవరంటే!:**

ప్రస్తుత ఫామ్ ప్రకారం పంజాబ్ కింగ్స్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ జట్టు ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. పంజాబ్ ప్రస్తుతం 3 విజయాలతో 3వ స్థానంలో ఉండగా, ముంబై కేవలం ఒక్క విజయంతో 9వ స్థానంలో ఉంది. ఈ రోజు పంజాబ్ గెలిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది.

**ముఖ్యమైన ఆటగాళ్లు:**

సూర్యకుమార్ యాదవ్: పంజాబ్‌పై సూర్యకు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు వారిపై 606 పరుగులు చేశాడు (స్ట్రైక్ రేట్ 156.58). వాంఖడేలో అతని స్ట్రైక్ రేట్ 187.50గా ఉండటం విశేషం. నేటి మ్యాచ్‌లో అతను టాప్ స్కోరర్‌గా నిలిచే అవకాశం ఉంది.

శ్రేయస్ అయ్యర్: పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. 4 మ్యాచ్‌ల్లో 137 పరుగులు చేశాడు. బుమ్రా బౌలింగ్‌లో అయ్యర్‌కు మంచి రికార్డు ఉంది (కేవలం ఒకసారి మాత్రమే అవుట్ అయ్యాడు).

**తుది జట్ల అంచనా:**

ముంబై ఇండియన్స్: ర్యాన్ రికెల్టన్, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్),ం

సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా.

**ఇంపాక్ట్ ప్లేయర్: అశ్వని కుమార్**

పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), కూపర్ కానలీ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), నెహాల్ వధేరా, మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్లెట్, వైశాఖ్ విజయ్‌కుమార్, అర్ష్‌దీప్ సింగ్.

ఇంపాక్ట్ ప్లేయర్: యుజ్వేంద్ర చాహల్

# ఏకంగా స్టేడియంలోనే డ్యాన్స్ చేసిన రోహిత్ శర్మ..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా వాంఖడే స్టేడియంలో ఈరోజు పంజాబ్ కింగ్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరగనున్న కీలక మ్యాచ్ కి రంగం సిద్ధమైంది. ఇక మ్యాచుకి ముందు రోహిత్ శర్మకి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వాంఖడే స్టేడియంలో బుధవారం జరిగిన ఫిట్‌నెస్ డ్రిల్ సమయంలో రోహిత్ సరదాగా డ్యాన్స్ చేస్తూ కనిపించడం నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది.

**రోహిత్ గాయంపై ఉత్కంఠ:**


గత ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ)తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఇక మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు కూడా అతను దూరంగా ఉండటంతో, పంజాబ్‌తో జరిగే కీలక మ్యాచ్‌లో రోహిత్ ఆడతాడా లేదా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ తాజాగా వైరల్ అయిన వీడియోలో రోహిత్ శర్మ తన మోకాళ్లను ఛాతీ వరకు ఎత్తుతూ చేసే వ్యాయామం (ఖీఊఅవంం ఐతీఅశ్రీశ్రీ) చేస్తూ, మధ్యలో ఫన్నీగా డ్యాన్స్ చేయడం కనిపించింది. ఇది చూసి అభిమానులు మురిసిపోతున్నప్పటికీ, మరో అంశం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఇక డ్యాన్స్ చేస్తున్న ఆ వీడియోలో రోహిత్ తన తొడ భాగంలో బ్యాండేజ్ చుట్టుకుని ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది.

**పంజాబ్ మ్యాచ్‌లో ఆడతాడా?:**

రోహిత్ శర్మ ప్రాక్టీస్‌లో హుషారుగా కనిపించినప్పటికీ, గాయం ఇంకా పూర్తిగా తగ్గలేదని ఆ బ్యాండేజ్ సూచిస్తోంది. ఒకవేళ ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోవద్దని భావిస్తే, రోహిత్ స్థానంలో డానిష్ మలేవార్ లేదా రాబిన్ మింజ్ ఓపెనర్లుగా వచ్చే అవకాశం ఉంది. టాస్ పడే వరకు హిట్ మ్యాన్ తుది జట్టులో ఉంటాడో లేదో వేచి చూడాల్సిందే.

# సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ ఔట్.. ఆ మ్యాచ్‌కి కెప్టెన్ సాబ్ ఎంట్రీ





సన్ రైజర్స్ హైదరాబాద్ టీంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో రెండో విజయం నమోదు చేసుకున్న ఆరెంజ్ ఆర్మీ ఈ నెల 18న ఉప్పల్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌కు ముందు జట్టులో పలు మార్పులు చేసింది. జట్టులో కీలక ఆటగాడు గాయం కారణంగా దూరమయ్యాడు. ఆ స్థానంలో మరో బౌలర్ ఎంట్రీ ఇచ్చాడు. కాగా, ఇషాన్ కిషన్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది.

సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ గా కొనసాగుతున్న ఇషాన్ కిషన్ ఆ బాధ్యతల నుంచి తప్పుకొనే టైం వచ్చింది. ఇదే సమయంలో జట్టులోనూ మార్పులు జరిగే ఛాన్స్ ఉంది. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ గాయంతో ఈ సీజన్ మొత్తానికే దూరం కాగా, అతడి స్థానంలో యాజమాన్యం శ్రీలంక యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ దిల్షాన్ మధుశంకను రూ. 75 లక్షలకు తుది జట్టులోకి తీసుకుంది. మధుశంక స్వింగ్ బౌలింగ్ తో బ్యాటర్లను ముప్పు తిప్పులు పెట్టగలడు. కాగా, ఫిట్‌నెస్ సమస్యలతో ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌లకు దూరమైన కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా తిరిగి జట్టులోకి వస్తున్నట్లు తెలుస్తుంది. ఆస్ట్రేలియాలో ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకుని, ఈ నెల 25వ తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌కు అతడు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. అన్ని జట్లకి మింగుడు పడని రాజస్థాన్ రాయల్స్ ను ఓడించిన సన్ రైజర్స్ హైదరాబాద్ కు తిరిగి కమిన్స్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. సన్ రైజర్స్ తదుపరి మ్యాచ్ సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్? ను ఢీ కొట్టనుంది. వెన్నుగాయం కారణంగా కొన్ని రోజుల నుంచి కమిన్స్? ఆటకు దూరంగా ఉంటున్నాడు. సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలిన 9 మ్యాచుల్లో కనీసం 7 మ్యాచులలో నెగ్గాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక కమిన్స్ కెప్టెన్ గా తిరిగి రావటం జట్టుకు అదనపు బలంగా మారబోతుంది.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776